సాక్షి విజయనగరం

శుక్రవారం ▪ 27 ▪ జనవరి ▪ 2023



ఆంధ్రా జట్టు ఘనవిజయం

జిల్లా వేదికగా జరిగిన రంజీ క్రికెట్ మ్యాచ్‌లో ఆంధ్రా క్రికెట్ జట్టు అస్సాం జట్టుపై ఇన్నింగ్స్ 95 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.

- 8లో



నేటి నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు

విజయనగరం జిల్లా రాజీవ్ క్రీడా మైదానం వేదికగా శుక్రవారం నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు జరగనున్నవి.

- 8లో

నేడు పరీక్ష పే చర్చ

విజయనగరం పూల్‌బాగ్: మనదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాఠశాల విద్యార్థులనుద్దేశించి నిర్వహించే పరీక్ష పే చర్చా కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు వీక్షించేలా జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్‌ఎమ్‌లు చర్యలు తీసుకోవాలని డీఈఓ లింగేశ్వరరెడ్డి గురువారం ఓ ప్రకటనలో సూచించారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

న్యూస్‌రీల్

విద్యతోనే వికాసం

- డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ భావన



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న భావన

విజయనగరం ఫోర్ట్: విద్యతోనే వికాసం సాధ్యమని, పిల్లలంతా విద్యావంతులు కావాలని డీసీఎంఎస్ చైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన పిలుపునిచ్చారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా డీసీఎంఎస్ కార్యాలయంలో గురువారం జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకే తలమానికంగా నిలిచిన రాజ్యాంగాన్ని భారత దేశానికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందించారన్నారు. భారత పౌరులంతా ఐక్యతతో ఉండి బాధ్యతతో మెలగాలన్నారు. రాజ్యాంగంలో పొందుపర్చిన విధంగా అందరికీ విద్యను అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలిపారు. మహిళా సాధికారతకు కొత్త నిర్వచనాన్ని ఇస్తూ మహిళలకోసం పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు అవనాపు విక్రమ్, డీసీఎమ్ఎస్ బిజినెస్ మేనేజర్ సాయికుమార్, అసిస్టెంట్ మేనేజర్ వి.శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

27 నుంచి వ్యాకులమాత యాత్ర



మాట్లాడుతున్న విచారణకర్త గొంగాడ రాజు

కొత్తవలస రూరల్: వ్యాకులమాత యాత్ర ఈ నెల 27న నవదిన పూజలతో ప్రారంభమవుతుందని ఫాదర్ గొంగాడ రాజు తెలిపారు. స్థానిక విలేకరులతో ఆయన గురువారం మాట్లాడుతూ ఫిబ్రవరి 4వ తేదీన జ్ఞానాపురం నుంచి మహా పాదయాత్ర గురుశ్రీ జొన్నాడ జాన్‌ప్రకాష్ ఆధ్వర్యంలో సాగుతుందన్నారు. ఫిబ్రవరి 5న వ్యాకులమాత యాత్ర జరుగుతుందని తెలిపారు. గాజువాక, సింహాచలం డిపోల నుంచి ప్రత్యేక బస్సుసర్వీసులు నడుస్తాయన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం



సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు

రాజాం: వసంత పంచమి సందర్భంగా రాజాం బస్టాండ్ ఆవరణలోని జ్ఞాన సరస్వతి ఆలయం వద్ద గురువారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజాంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన 205 మంది చిన్నారులతో వారి తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ ఈఓ శ్యామలరావు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వానపల్లి నర్సింగరావు, ఆలయ అర్చకులు రంపా రామచంద్రరావు తదితరులు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు.

గణతంత్రం... విజయపథం

- అన్ని రంగాల్లో శరవేగంగా జిల్లా అభివృద్ధి
- అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో సంక్షేమ కార్యక్రమాలు
- ప్రజాప్రతినిధులు, అధికార యంత్రాంగం సమష్టి కృషి
- జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ ఎ.సూర్యకుమారి
- పోలీస్ పరేడ్ మైదానంలో అట్టహాసంగా సాగిన వేడుకలు



కార్యక్రమాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఎ.సూర్యకుమారి



జాతీయ జెండాను ఎగురవేస్తున్న కలెక్టర్ సూర్యకుమారి



గణతంత్ర వేడుకలను తిలకిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, మేయర్ విజయలక్ష్మి తదితరులు

సాక్షి ప్రతినిధి, విజయనగరం: మహాకవి గురజాడ అప్పారావు నడయాడిన విజయనగరం జిల్లా పురోభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఎ.సూర్యకుమారి పిలుపునిచ్చారు. రాజ్యాంగ రూపకర్తల ఆశయాల సాధనే లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటుతో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని చెప్పారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నట్టు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. విజయనగరంలోని పరేడ్ మైదానంలో గురువారం 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత జాతీయ పతకాన్ని ఎగురవేసిన ఆమె పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఉత్తమ సేవలందిస్తున్న ఉద్యోగులను ప్రశంసా పత్రాలతో సత్కరించారు. వేడుకలకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎస్పీ ఎం.దీపిక, జేసీ మయూర్ అశోక్ , డీఆర్‌ఓ గణపతిరావు, ఆర్డీఓ సూర్యకళ, కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీమేయర్ రేవతి తదితరులు హాజరయ్యారు. జిల్లాలో గత ఏడాది కాలంలో సాధించిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాల వివరాలను కలెక్టర్ వెల్లడించారు. ఆమె ప్రసంగంలో ముఖ్యాంశాలు...



- శతశాతం అక్షరాస్యత సాధించే దిశగా జిల్లా అడుగులు వేస్తోంది. ప్రస్తుతం గ్రామ/వార్డు సచివాలయాల వారీగా నిరక్షరాస్యులను గుర్తించే కార్యక్రమం జరుగుతోంది. చిట్టి గురువులు ప్రత్యేక కార్యక్రమం ద్వారా జిల్లా సగటు అక్షరాస్యత 58.89 శాతం నుంచి 94 శాతానికి పెరిగింది.
- మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను అమలుచేయడమే గాక వారు ఆత్మవిశ్వాసంతో ఆర్థిక స్వావలంబన సాధించేదిశగా జిల్లాలో 3,272 సఖి గ్రూపులను ప్రారంభించాం.
- వైఎస్సార్ రైతుభరోసా, పీఎం కిసాన్ పథకం కింద గత ఏడాది రెండు విడతల్లో 2.51 లక్షల రైతు కుటుంబాలకు రూ.289.46 కోట్ల మేర పెట్టుబడి సాయం అందింది. ప్రభుత్వ సంపూర్ణ సహకారం, ప్రకృతి అనుకూలతతో ఈ ఏడాది సాగు విస్తీర్ణం 92,944 హెక్టార్లకు పెరిగింది. సుమారు 4.63 లక్షల టన్నుల ధాన్యం పంట వచ్చింది. గత 15 ఏళ్లలో ఎప్పుడూ లేనివిధంగా వరి పంటలో సగటున ఎకరాకు 2,110 కిలోల దిగుబడి వచ్చింది. దళారులకు చెక్ పెట్టి రైతుభరోసా కేంద్రాల ద్వారా 2.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. రూ.435 కోట్ల మేర రైతుల ఖాతాల్లో జమ చేశాం.
- జిల్లాలో 27,664 మంది రైతులు ప్రకృతి సేద్యం చేస్తున్నారు. ఆర్గానిక్ బెల్లం, ధాన్యం టీటీడీ సహా పలు దేవాలయాలకు పంపించడానికి సిద్ధం చేస్తున్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ఇటీవల చిరుధాన్యాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించాం.
- జీడి, మామిడి, అరటి, కొబ్బరి, పామాయిల్ తదితర ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచడానికి, పంటల నిల్వకు కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేసే దిశగా కృషిచేస్తున్నాం.
- మత్స్య ఉత్పత్తుల నిల్వ కోసం, ఫిష్ ఆంధ్రా అవుట్ లెట్లకు మత్స్య ఉత్పత్తులను సరఫరా చేయడానికి విజయనగరం, బొబ్బిలిలో ఆక్వా హబ్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.
- తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు ద్వారా మరో 15 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.137 కోట్లతో గజపతినగరం బ్రాంచ్ కెనాల్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పిల్ల కాలువల నిర్మాణానికి ప్రభుత్వం గత బడ్జెట్‌లో రూ.126.21 కోట్ల నిధులను కేటాయించింది. తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టు పనులకు రూ.124.50 కోట్లను మంజూరు చేసింది.
- గత వందేళ్లలో ఏ ప్రభుత్వమూ చేయనివిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూవివాదాలను తావులేకుండా తలపెట్టిన వైఎస్సార్-జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష కార్యక్రమం కింద భూముల సమగ్ర సర్వే శరవేగంగా చేపట్టింది.
- నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో ఉగాది నాటికి జిల్లాలో 34,505 ఇళ్లను పూర్తి చేసి గృహప్రవేశాలు నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆయా లబ్ధిదారులకు బిల్లుల రూపంలో సుమారు రూ.555.27 కోట్లను చెల్లించింది. జల జీవన్ మిషన్ ద్వారా 734 జగనన్న కాలనీల్లో రూ.138.81 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించే పనులు జరుగుతున్నాయి.
- జిల్లాలో ఎనిమిదో తరగతి చదువుతున్న 18,101 మందికి, వారికి బోధిస్తున్న 2,457 మంది ఉపాధ్యాయులకు బైజూస్ కంటెంట్‌తో ట్యాబ్‌లను ప్రభుత్వం ఉచితంగా అందించింది.
- మనబడి నాడు-నేడు పథకం పనుల ప్రగతిలో విజయనగరం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉంది. రెండో విడతలో ఎంపిక చేసిన 720 పాఠశాలల్లో రూ.237.47 కోట్లతో సౌకర్యాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. అలాగే రూ.11.81 కోట్లతో 17 జూనియర్ కళాశాలల అభివృద్ధి జరుగుతోంది.
- జగనన్న అమ్మ ఒడి ద్వారా గత ఏడాది 1,73,440 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.107.50 కోట్ల సొమ్ము జమ అయ్యింది. జగనన్న విద్యాదీవెన ద్వారా 50,276 మంది విద్యార్థులకు రూ.107.50 కోట్ల మేర ఫీజుల కింద ప్రభుత్వం చెల్లించింది.
- జిల్లా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం ఆవిర్భవించింది. కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి త్వరలోనే శాశ్వత భవనాల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. ప్రభుత్వం రూ.500 కోట్లతో కొత్తగా ఏర్పాటు చేసిన విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి 150 మంది ఎంబీబీఎస్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానున్నాయి.
- వైఎస్సార్ పింఛను కానుక రూ.2,750కు ప్రభుత్వం పెంచింది. జనవరిలో 2.83 లక్షల మంది పింఛనుదారులకు రూ.77.03 కోట్ల మేర వలంటీర్ల ద్వారా ప్రభుత్వం అందించింది.
- ఫ్యామిలీ డాక్టర్, వైఎస్సార్ కంటి వెలుగు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ బీమా, జగనన్న తోడు, వైఎస్సార్ సున్నా వడ్డీ, జగనన్న చేదోడు, వైఎస్సార్ కాపునేస్తం, వైఎస్సార్ వాహన మిత్ర, వైఎస్సార్ నేతన్న నేస్తం తదితర సంక్షేమ పథకాలు అర్హతే ప్రామాణికంగా అమలు జరుగుతున్నాయి.
- భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అవసరమైన 2,771 ఎకరాల భూసేకరణ పూర్తి అయ్యింది. త్వరలోనే శంకుస్థాపనకు ఏర్పాట్లు చేస్తున్నాం.
- ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు, కొత్త జాతీయ రహదారులు, రైల్వే లేన్ల నిర్మాణానికి భూసేకరణ జరుగుతోంది.
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులకు అందిన విజ్ఞప్తుల మేరకు ప్రజావసరాలకు సంబంధించిన 1,067 పనులు మంజూరయ్యాయి. వాటిలో ఆరు పూర్తికాగా, మరో 844 పనులు వివిధ దశల్లో ఉన్నాయి.



దివ్యాంగ చిన్నారుల నృత్య ప్రదర్శన



పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న కలెక్టర్ సూర్యకుమారి



విద్యార్థిని నృత్య భంగిమ

అలరించిన ప్రదర్శనలు

విజయనగరం అర్బన్: విజయనగరం పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో వివిధ విద్యాలయాలకు చెందిన చిన్నారులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. జామి కేజీబీవీ బాలికల దేశభక్తి గీత నృత్యప్రదర్శన, రీ సర్వే, సఖి బృందాలు, ఫ్యామిలీ ఫిజీషియన్, అవయదానం, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్‌లపై ప్రదర్శించిన ప్రత్యేక నాటికలు చక్కని సందేశాన్నిచ్చాయి. చిన్నారుల సాహస విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన



విద్యాశాఖ సర్వశిక్షా శకటం (ప్రథమ బహుమతి)



కాలుష్యనియంత్రణ మండలి శకటం (ద్వితీయ)



వయోజన విద్య విభాగం చిట్టిగురువులు (తృతీయ బహుమతి)

వివిధ ప్రభుత్వ శాఖలు శకటాల ద్వారా తమ ప్రగతిని వివరించాయి. వ్యవసాయ, గ్రామీణ నీటి సరఫరా, మెడికల్ కాలేజ్, విద్య, హౌసింగ్, భూ సేకరణ, చిట్టి గురువులు, కాలుష్య నియంత్రణ మండలి, ఫిష్ ఆంధ్ర శకటాలు ఆకట్టుకున్నాయి. మెప్మా, ఐసీడీఎస్, ఫిష్ ఆంధ్రా, మార్కుఫెడ్, ప్రకృతి వ్యవసాయం, అటవీశాఖల ఆధ్వర్యంలో ప్రదర్శించిన స్టాల్స్ ఆకర్షణీయంగా నిలిచాయి. 12 శకటాలలో విద్యాశాఖ సర్వశిక్షా శకటానికి ప్రథమ బహుమతి లభించింది. కాలుష్య నియంత్రణ మండలి(ద్వితీయ), వయోజన విద్యాశాఖకు చెందిన చిట్టిగురువులు శకటానికి తృతీయ బహుమతి లభించగా, వ్యవసాయ శాఖ శకటానికి కన్సోలేషన్ బహుమతిని ఇచ్చారు. మిగిలిన శాఖలకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

సరస్వతీ నమస్తుభ్యం..!





జ్ఞానసరస్వతీ అమ్మవారి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న చిన్నారులు, తల్లిదండులు

- జ్ఞానసరస్వతి ఆలయానికి పోటెత్తిన భక్తజనం
- సుమారు నాలుగువేల మంది చిన్నారులకు అక్షరాభ్యాసం
- అమ్మవారిని దర్శించుకున్న 50వేల మందికి పైగా భక్తులు

విజయనగరం టౌన్: వసంత పంచమి పర్వదినాన విజయనగరం జిల్లా కేంద్రంలోని జ్ఞానసరస్వతి ఆలయంలో అక్షర మంత్రం మారుమోగింది. వేలాదిమంది చిన్నారులు చదువుల తల్లి సాక్షిగా అక్షరాభ్యాసం చేశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. ధన్వంతరీ, సప్తమేధాగణపతి, లక్ష్మీ భువనేశ్వరీ సహిత జ్ఞాన సరస్వతీ అమ్మవారికి శారదాసేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి శ్రీధర్, గుడిశ శ్రీనివాసరావుల నేతృత్వంలో గురువారం వేకువజామునుంచి విశిష్ట పూజలు జరిపారు. ఉదయం 3.30 గంటల నుంచి సుప్రభాతసేవ, 4 గంటలకు ఆరాధన, 5 గంటలకు కుంకుమార్చనలు చేశారు. 6 గంటల నుంచి సాయంత్రం వరకూ గంటకు ఓ బ్యాచ్ చొప్పున సుమారు నాలుగు వేల మంది చిన్నారులతో అక్షరాలు దిద్దించారు. ఉదయం నుంచి అమ్మవారిని సుమారు 50వేల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రాంగణంలోనే అల్పాహారం, భోజనం, చిన్నారులకు మంచినీరు, మజ్జిగ, పాలు తదితర వాటిని ఆలయ కమిటీ సమకూర్చింది. ఎక్కడికక్కడ సేవకులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు చేపట్టారు. వసంతపంచమి సందర్భంగా వచ్చిన భక్తులతో రింగురోడ్డు ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. గంటకు పైగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. టూటౌన్, ట్రాఫిక్ పోలీసులు సేవలందించారు.

న్యాయవ్యవస్థను ముందుకు తీసుకెళ్దాం



సమావేశంలో మాట్లాడుతున్న జస్టిస్ మన్మథరావు

- బాధిత ప్రజలకు న్యాయవ్యవస్థే దిక్కు
- హైకోర్టు జడ్జి, జస్టిస్ కె.మన్మథరావు

విజయనగరం లీగల్: న్యాయవ్యవస్థపై నమ్మకం పెంచుతూ... మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన నైతిక బాధ్యత న్యాయవాదులదేనని హైకోర్టు జడ్జి, జస్టిస్ కె.మన్మథరావు పేర్కొన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన 74వ భారత గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.కల్యాణచక్రవర్తితో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి మహాత్మునికి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా న్యాయసేవా సదన్‌లో ఏర్పాటుచేసిన న్యాయవాదుల ఆత్మీయ సత్కారసభలో హైకోర్టు జడ్జి మాట్లాడారు. బాధిత పీడిత ప్రజలు న్యాయవ్యవసను ఆశ్రయించడాన్ని మనందరం గుర్తించాలన్నారు. పెండింగ్ కేసులు పెరిగేందుకు రాష్ట్ర విభజన ఒక కారణమన్నారు. దీనిని నివారించాల్సిన బాధ్యత న్యాయమూర్తులు, న్యాయవాదులదేనన్నారు. సామాన్య ప్రజలకు సత్వర న్యాయం అందించగలిగిన నాడే న్యాయవ్యవస్థకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ నేటి యువతలో దేశభక్తి కొరవడిందన్నారు. హక్కులకోసం పోరాడే ముందు బాధ్యతలను గుర్తెరగాలని సూచించారు. అనంతరం న్యాయమూర్తులు, న్యాయవాదులు జస్టిస్ మన్మథరావును జ్ఞాపికలు, దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు కె.రాధారత్నం, షేక్ సికిందర్‌భాషా, జె.శ్రీనివాసరావు, రాష్ట్ర బార్‌కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ కోలగట్ల తమ్మన్నశెట్టి, న్యాయవాదుల సంఘ ప్రతినిధులు బండారు సంజీవరావు, వై.హరికృష్ణ, బి.భాస్కరరావు, కె.చిన అప్పారావునాయుడు పాల్గొన్నారు.



జస్టిస్ మన్మథరావును సత్కరిస్తున్న దృశ్యం

క్లుప్తంగా

జెడ్పీలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



జిల్లా పరిషత్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అధికారులు

విజయనగరం గంటస్తంభం: జిల్లా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో 74వ గణతంత్ర దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ముందుగా సీఈఓ ఎం.అశోక్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించగా.. జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, అధికారులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు వీక్షించిన అనంతరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ..ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ 74వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్కరికి వివిధ సంక్షేమ పథకాలను అందిస్తూ వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడుతున్నారని గుర్తు చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈఓ రాజకుమార్, డీపీఓ నిర్మలాదేవి జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్లో రిపబ్లిక్ వేడుకలు



జాతీయ జెండాకు వందనం చేస్తున్న ప్రిన్సిపాల్ కులకర్ణి, తదితరులు

విజయనగరం రూరల్: కోరుకొండ సైనిక్ స్కూల్‌లో 74వ గణతంత్ర దిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కల్నల్ అరుణ్ ఎం.కులకర్ణి ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయపతాకావిష్కరణ గావించారు. ముందుగా ఆయన స్మారక స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి యుద్ధవీరులకు నివాళులర్పించారు.అనంతరం 450 మంది ఎన్‌సీసీ క్యాడెట్‌లు పాల్గొన్న సెరిమోనియల్ పరేడ్‌ను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా తరగతుల్లో డ్రిల్‌లో ఉత్తమంగా నిలిచిన క్యాడెట్‌లకు అవార్డులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పరిమళించిన మానవత్వం



రంగనాథస్వామి ఆలయంలో వివాహం జరిపిస్తున్న మొయిద సోదరులు

రేగిడి: ఆ వివాహానికి వచ్చినవారందరి కళ్లల్లో ఆనందబాష్పాలు రాలాయి. వధువు మెడలో వరుడు తాళి కడుతున్న సమయంలో అక్కడ ఉన్న వారంతా కల్యాణ కర్తలైన ఇద్దరు అన్నదమ్ములను ఘనంగా ప్రశంసించారు. ఈ అపురూప ఘట్టం మండలంలోని వావిలవలస గ్రామంలో గురువారం జరిగింది. 15 ఏళ్ల క్రితం గ్రామానికి చెందిన కొయ్యాన లక్ష్మి..తన తల్లిదండ్రులైన చిన్నారావు, మంగమ్మలను కోల్పోయింది. ఆమె తోబుట్టువు నాగమణికి వివాహమై అత్తారింటికి వెళ్లిపోయింది. అప్పటినుంచి లక్ష్మికి తామున్నామంటూ భరోసా ఇచ్చిన మిధునం సినీ నిర్మాత మొయిద ఆనందరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ సర్పంచ్ మొయిద ప్రసన్నలక్ష్మి, శ్రీనివాసరావులు ఆమె బాగోగుల విషయంలో చేదోడు వాదోడుగా ఉంటూ వచ్చారు. లక్ష్మికి పెళ్లి వయస్సు రావడంతో వివాహం చేయాలని భావించిన తడవుగా అదే గ్రామానికి చెందిన కర్రి శ్రీనివాసరావుతో సంబంధం కుదిర్చారు. మంచి ముహూర్తం కావడంతో గురువారం గ్రామంలోని రంగనాథస్వామి ఆలయంలో వేద మంత్రాల సాక్షిగా ఆ జంటను ఒక్కటి చేసి తమ గొప్ప మనసును చాటుకున్నారు. అంతే కాకుండా పూరింటిలో ఉంటున్న లక్ష్మికి తల్లిదండ్రుల మాదిరిగా అంతా తామై చక్కటి ఇంటిని నిర్మించారు. తనకు తల్లిదండ్రులు లేకపోయినప్పటికీ దేవుడు తన ఇద్దరు అన్నయ్యలు ఇచ్చాడంటూ పెండ్లి కుమార్తె లక్ష్మి మెరిసే కళ్లతో సంతోషం వెలిబుచ్చింది. ఈ కార్యక్రమానికి పంచాయతీ సభ్యులు, గ్రామస్తులు హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. అనంతరం బంధుమిత్రులకు భోజనాలు ఏర్పాటు చేశారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 547.00
విజయనగరం	రూ. 547.00
శ్రీకాకుళం	రూ. 551.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24కే. 10గ్రా.)	54,930–00
బంగారం(22కే. 10గ్రా.)	50,350–00
వెండి (కిలో)	74,500–00

చికెన్

బ్రాయిలర్		
లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹115	₹200	₹ 210

ఉత్తమ సేవకు గుర్తింపు..



బి.అరుణకుమారి, జిల్లా ఆడిట్ అధికారి



ఎస్.కె.మల్లేశ్వరరావు, ఎ.డి మైనింగ్



ఎ.కల్యాణ్ చక్రవర్తి, డీఆర్‌డీఏ పీడీ



టి.సుదర్శనం, కాలుష్య నియంత్రణ మండలి



డాక్టర్ ఎం.తులసి, జిల్లా మలేరియా అధికారి



ఎస్.వి.రమణకుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి



భూగర్భ జలశాఖ డీడీ ఎస్.వి.కె.దుర్గా ప్రసాద్‌కు అవార్డు అందజేస్తున్న కలెక్టర్ సూర్యకుమారి



ఎం.వి.సూర్యకళ, ఆర్డీవో



నారాయణరావు, ఏపీఆర్‌వో



ఎం.అప్పారావు, ఆర్డీవో, చీపురుపల్లి



బి.సుదర్శనదొర, ప్రత్యేక ఉపకలెక్టర్ పార్వతీపురం



కె.పద్మలత, ఉపకలెక్టర్, చీపురుపల్లి



జి.వి.బి.జగదీష్, ఎ.డి, దివ్యాంగుల శాఖ



కె.మధుసూదనరావు, డీఎస్‌వో



కె.మీనాకుమారి, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల శాఖ



బి.లింగేశ్వరరెడ్డి, డీఈవో



జి.ఎస్.నిర్మలాదేవి, డీపీవో



బి.ఉమాశంకర్, ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్



పి.నాగేశ్వరరావు, ఎస్ఈ, విద్యుత్‌శాఖ



ఎస్.జ్యోతి, ఈఈ, మెప్మా



ఎం.ఆనంద్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (ఏపీసీఎన్ఎఫ్)



డాక్టర్ వై.వి.రమణ, జిల్లా పశు సంవర్థక శాఖ అధికారి



డాక్టర్ అశోక్ కుమార్, సీఈవో, జిల్లా పరిషత్



ఏ.వి.సాల్మన్ రాజు, ఎ.డి, పట్టు పరిశ్రమ



ఎస్. తిరుపతినాయుడు, ప్రిన్సిపాల్ డైట్ కళాశాల



డాక్టర్ కె.పద్మలీల, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్



వేదవతి, ఎంపీడీవో, బొండపల్లి



యు.దుర్గాప్రసాద్, వెహికల్ ఇన్‌స్పెక్టర్



కె.స్వర్ణకుమార్, డిప్యూటీ తహసీల్దార్, గంట్యాడ

విజయనగరం ఫోర్ట్: విజయనగరం జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు గుర్తింపు లభించింది. ఈ మేరకు 74వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో కలెక్టర్ ఎ.సూర్యకుమారి విధుల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు గురువారం అవార్డులు అందజేశారు. అవార్డులు అందుకున్న వారి వివరాలిలా ఉన్నాయి.

జిల్లా అధికారులు..
గరే మురళీ మోహనరావు, ఎస్వీకే దుర్గాప్రసాద్, డాక్టర్ ఎస్వీ రమణకుమారి, డాక్టర్ ఎం.తులసి, టి.సుదర్శనం, ఎ.కల్యాణ్ చక్రవర్తి, ఎస్కే మల్లేశ్వర రావు, బి.అరుణకుమారి, ఎం.వి.సూర్యకళ, పి.శేషశైలజ, ఎం.అప్పారావు, బి.సుదర్శనదొర, కె.పద్మలత, జీవీబీ బి.జగదీష్, కె.మధుసూదనరావు, కె.మీనా కుమారి, బి.లింగేశ్వరరెడ్డి, జి.ఎస్.నిర్మలాదేవి, బి.ఉమాశంకర్, పి.నాగేశ్వరరావు, ఎస్.జ్యోతి, ఎం.ఆనంద్, డాక్టర్. వైవీ రమణ, డాక్టర్ అశోక్ కుమార్, ఏవీ సాల్మన్ రాజు, డాక్టర్.ఎస్.తిరుపతినాయుడు

రెవెన్యూశాఖ, కలెక్టరేట్‌లో..
ఎస్.కూర్మనాథరావు, ఎస్.రమేష్, పి.రాము, యు.సుధ, వి.నీలిమ, డి.శ్రీరామ్‌కుమార్, జి.వెంకట హరికృష్ణ, పి.దుర్గాప్రసాద్, పి.చిరంజీవి శివ అన్వేష్, వి.గౌరీ చైతన్య, షేక్ రఫీ, గంటా కృష్ణ

రెవెన్యూశాఖ , విజయనగరం డివిజన్..
పి.ఆదిలక్ష్మి, కె.స్వర్ణకుమార్, పి.సునీత, జి.రవి కిరణ్, ఎ.భరత్‌కుమార్, ఎస్.షణ్ముఖరావు

రెవెన్యూ శాఖ, చీపురుపల్లి..
ఎ.సులోచనారాణి, ఐ.సూర్యనారాయణ, ఎ.సాయి కామేశ్వరరావు, కె.గిరిధర్, జె.మురళీమోహనరావు, ఎం.కిరణ్‌కుమార్

రెవెన్యూశాఖ, బొబ్బిలి..
ఎం.అరుణకుమారి, కె.సత్యనారాయణ, కేఎస్‌వీ రామ్‌కుమార్

కేఆర్ఆర్‌సీ విభాగంలో కె.తిరుపతిరావు

ప్రత్యేక ఉపకలెక్టర్ (భూ సేకరణ) తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టులో..
బడ్నాన నాగలక్ష్మి

జిల్లా సర్వే, భూమి రికార్డుల కార్యాలయం..
పి.శ్రీనివాసరావు, ఎ.మన్మథరావు, పి.ఖాదర్, జి.అప్పారావు

జిల్లా పౌరసరఫరాల శాఖ..
బొట్టా మురళీకృష్ణ, పి.వసంతలక్ష్మి, వై.వసంత, జి.రమణ

జిల్లా విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ
టీఎస్ఎస్ జనార్దనరావు, ఎల్.ఉమామహేశ్వరరావు, కె.మహేశ్వరరావు, జి.జోగినాయుడు, పి.ప్రసన్నకుమార్, ఆర్.శ్రావణ్‌కుమార్, ఎ.గంగులు, బి.రామారావు, కె.శివకుమార్.

అటవీశాఖ..
బి.అప్పలరాజు, కె.వి.ఎస్.రాజు, పి.మధుమోహన్ రావు, కె.స్వప్న, వి.శ్రీనువాసరావు, జి.పూజ

పోలీస్ ట్రైనింగ్ కళాశాల..
పి.వి.అప్పారావు, టి.భవాని, జి.రామకృష్ణ, ఎ.దాశరథి, పి.కోటేశ్వరరావు, కె.మురళీమోహనరావు, ఐ.మృత్యుంజయరావు, కె.శ్రీనివాసరావు, ఎస్.షణ్ముఖరావు, జి.మురళీధర్, జి.కృష్ణారావు, బి.వేణుగోపాల్, డి.శశికిరణ్‌కుమార్, ఎస్.రామునాయుడు, ఆర్.గురువులు, ఎస్.ప్రసాదరావు, వై.చిన్నారావు, సీహెచ్.రామారావు, ఎస్.వెంకటరావు, ఎం.సత్యమూర్తి

జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి కార్యాలయం..
బి.వెంకటరావు, కేకేవీ విజయనాథ్, జి.రాంబాబు, వి.రఘురామ్, పి.కేశవరావ్, వి.అశోక్‌కుమార్, పి.నారాయణరావు, జె.తారకేశ్వరరావు, జి.వీరబాబు, సీహెచ్.గంగరాజు, జి.శిరీష, బి.మురళీమోహనరావు, వి.నారాయణరావు, బి.ఉషారాణి, జి.నిర్మలాకుమారి, ఎస్.పైడి రామారావు, కేవీఆర్ మూర్తి, బి.వి.రమణ, ఎం.వాసుదేవరావు, ఎం.రాజారావు, ఎ.విజయ్‌కుమార్, వై.కృష్ణమూర్తి, ఎ.ఆర్.పండా, కె.లక్ష్మీరాజ్యం, జి.మహేశ్వరరావు, జి.జనార్దనరావు, ఎస్.చంద్రినాయుడు, ఎస్.వైకుంఠరావు, పి.గోవిందమహేష్, ఐ.సురేష్‌కుమార్, జి.నాగేంద్రప్రసాద్, ఎం.వాసు, పి.అప్పలనాయుడు, ఎస్.మహేశ్వరరావు, సీహెచ్.సంతోష్, ఎస్.గౌరినాయుడు, షేక్ సలీం, ఎస్.రవి, టి.అప్పలనాయుడు, కె.రమేష్, జె.వేంకటేశ్వరరావు, ఎం.వెంకటరమణ, ఎం.గోవింద, కె.గోవింద, ఎం.విజయ్‌చంద్ర, సీహెచ్.శ్రీను, ఎస్.గణపతి, వై.దుర్గరాజు, పి.శ్రీనివాసరావు, జి.హారిక, పి.ప్రేమకుమార్, బి.గాయత్రి, కొల్లి ప్రభావతి, కె.యశోద

5వ బెటాలియన్, పోలీసు శాఖ..
డి.రాజు, ఎం.చాణక్య, కె.శివకుమార్, ఎ.నాగేశ్వరరావు, ఎన్.రాధాకృష్ణ, కె.శంకరరావు, ఎన్.గుడారు, పి.శ్రీనివాసరావు, ఎం.వెంకటరావు, జి.శ్రీనుబాబు, పి.వి.ఆర్.మూర్తి, ఎం.భాస్కరరావు, కె.శ్రీనివాసరావు, ఎ.ప్రసాదరావు, సి.హెచ్.శ్రీరాములు, ఎస్.తిరుపతిరావు, పి.బంగారినాయుడు, వి.రామినాయుడు, కె.వి.వి.రమణ, టి.తవిటినాయుడు, బి.దివాకర్‌చౌదరి, జి.అప్పారావు.

పోలీసు శాఖ–ప్రాంతీయ నిఘా, అమలు..
ఆర్.అప్పలనాయుడు, ఎస్.అశోక చక్రవర్తి, బి.నాగేశ్వరరావు, టి.రవికుమార్.

పోలీసు శాఖ–కోస్టల్ సెక్యూరిటీ విభాగం..
వి.శ్రీనివాసరావు, పి.రవీంద్ర, పి.రామకృష్ణ, ఎ.రమేష్, ఎం.రవి

జిల్లా సబ్‌జైలు అధికారి కార్యాలయం..
జి.సీతారాం పాత్రో, సీహెచ్.కృష్ణారావు, ఎస్.ఎల్లమ్మ

ప్రాసిక్యూషన్ శాఖలో..
ఎం.ఖజానారావు, పి.వి.ఎస్.జయలక్ష్మి

మద్యనిషేధం, అబ్కారీ శాఖలో..
కేవీ సన్యాసిరావు, బీఎస్.ప్రసాద్

ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ..
పైడి పాపారావు

ప్రభుత్వ వైద్య కళాశాల ..
డాక్టర్ కె.పద్మలీల, డాక్టర్ పి.విజయబాబు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ..
డాక్టర్ జి.సంతోషి కుమారి, డాక్టర్ టి.తిరుపతి స్వామి, డాక్టర్ రాజేష్ వర్మ, డాక్టర్ కె.త్రినాథరావు, కందుకూరి శివకిశోర్, బి.ప్రమీలా దేవి, బి.నాగమణి స్టాఫ్‌నర్స్, ఐ.రామలక్ష్మి స్టాఫ్‌నర్స్, ఎస్.శ్రీజ, ఎన్.గీత, వై.వింధ్యా మాధురి, టి.లిల్లీ పుష్ప, కె.రాజేశ్వరి, టీఎస్.కళావతి, సీహెచ్.రమాదేవి, సీహెచ్.మహేశ్వరి, ఆర్.అసిరితల్లి, కె.ఉష, ఎస్.సూర్యకళ, బి.జయమ్మ, నిమ్మకాయల నీలిమ, లక్కిడాపు అబద్ధం, ఎస్.విజయలక్ష్మి, సీహెచ్.గౌరి, బి.తారకేశ్వరరావు

ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయంలో..
ఎం.నాగేశ్వరరావు

ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ ..
ఇ.దేవి మీనాక్షి, డాక్టర్ ఎం.అరుణకుమారి, నిద్దాన పావని, ఎ.విజయలక్ష్మి

వ్యవసాయ శాఖ..
వి.దేవభూషణరావు, మురళీకృష్ణ, వి.గౌరి

వ్యవసాయ శాఖ–ఏపీసీఎన్ఎఫ్..
సీహెచ్ఎస్‌వీ దేవి వరప్రసాద్, సమ్మంగి రాము, గొర్లె సత్యనారాయణ, పందిరిపల్లి దయాకర్

గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్యంలో..
బి.ప్రవీణ్‌శంకర్, ఎస్.కవిత, ఎం.కుమార స్వామి

భూగర్భ జలవనరుల శాఖ
కె.పుష్పలత, జి.త్రివేణి

ఉద్యానశాఖలో..
పి.మోహనకృష్ణ, ఆర్.రాంబాబు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థ..
టి.భాస్కరరావు

విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమశాఖలో..
ఎస్.ఈశ్వరరావుయువజన సర్వీసుల శాఖ, సెట్విజ్, కేవీఎస్ఎస్ మూర్తి

జిల్లా ఆడిట్ అధికారి వారి కార్యాలయం
ఎంఎస్ఎస్ఎల్ఎస్. కుమార్, పి.సీతారామణమ్మ, ఎం.కిశోర్, ఎం.ప్రసాద్, జె.సందీప్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
జీవీవీఎస్ఎస్.నారాయణ, పి.రత్నం, కేవీ రమణరాజు

సాంఘిక సంక్షేమ శాఖ..
బి.సాయి వెంకట జగదీష్, జి.వెంకటరావు.

జిల్లా నీటి యాజమాన్య సంస్థ..
బి.వి.సత్యవతి, పి.వేపారమ్మ.

జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిక శాఖ,
పి.లక్ష్మణరావు

రవాణా శాఖ..
యు.దుర్గ ప్రసాద్, డి.మంజుల, పి.శ్రీనుబాబు

మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, విజయనగరంలో..
ఎల్.పైడిరాజు, కె.రాజ్యలక్ష్మి, జి.ఎర్రయ్యమ్మ , కె.సదాశివ, ఎం.రాము, లక్ష్మి గురనాథమమ్మ, బి.గోవిందమ్మ

పట్టణ పేదరిక నిర్మూలన యాజమాన్యం..
కె.సన్యాసిరావు, జి.జగదీశ్వరి, కె.అప్పలనాయుడు, పి.వెంకటరావు

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ..
ఆర్.స్వాతికుమారి, ఎల్.సుధీర్‌కుమార్, ఎస్.సత్యనారాయణరెడ్డి

పశు సంవర్థక శాఖ..
డాక్టర్ టి.రమణాచలం, డాక్టర్ వి.సుధీర్‌కుమార్, డాక్టర్ ఇ.అరుణ, వి.శివప్రసాదరావు, డి.ఉమామహేశ్వరరావు

మార్కెటింగ్ శాఖ..
టి.అనిల్ ప్రసన్నకుమార్, పతివాడ అప్పలనాయుడు

పట్టుపరిశ్రమ శాఖ..
గుడ్ల శ్రీనివాసరావు, గొట్టిపాటి శ్రీనివాసరావు.

కార్మికశాఖలో..
ఆర్.రమాదేవి, పి.మురళీ కాంతారావు.

జిల్లామైనార్టీ సంక్షేమ శాఖ..
రాయవరపు శిరీషనాయుడు, వి.రవిచందు.

జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవ సహకార సంస్థ..
టి.లక్ష్మీ నరసమ్మ, కె.ఎస్.ప్రభాకర్,

రహదారులు, భవనాల శాఖ..
టి.శ్రీనివాసరావు, ఎన్.నరసింహమూర్తి, కె.శ్రీనివాసరావు

రిజిస్ట్రేషన్/ స్టాంపుల శాఖ..
ఆర్.జగదీశ్వరరావు, బి.కృష్ణసందీప్, ఎన్.కృష్ణ

సమగ్ర శిక్ష..
ఎస్.సూర్యారావు, జి.వి.ఎన్.ఎస్.రామకృష్ణ, పి.స్వప్న, కె.రామకృష్ణ, ఆర్.ఈశ్వరరావు

జిల్లా చేనేత, జౌళిశాఖలో..
మహబూబ్ వలీ

గనులు, భూగర్భ శాఖ..
బి.సాంబశివరెడ్డి

తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆపరేషన్ సర్కిల్..
పి.అనురాధ, ఎల్.నాగవైదేహి, డి.ప్రసాదరావు, సత్రి ఎల్.శ్రీను

ఆంధ్రప్రభుత్వం ప్రభుత్వ జీవిత బీమా సంస్థ..
ఈ.కరుణ, కె.సుధారాణి.

ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థ..
ఎం.వాణిశైలజ, కె.శివప్రసాదరావు, ఎస్.స్వప్న, వై.వెంకటేశ్వరరావు

పరిశ్రమల శాఖ..
ఆర్.సోనా

వయోజన విద్య
అల్లు. సోమేశ్వరరావు

విద్యాశాఖలో..
జె.త్రినాథరావు, ఎం.శ్రీనివాసరావు, బి.లక్ష్మణరావు, ఎస్.సి.హెచ్.శివాజీ

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమగురుకుల విద్యాలయాల సంస్థ శాఖ..
బి.బుచ్చిరాజు, పి.ప్రతిభాప్రభావతి, సీహెచ్ సత్యనారాయణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణ సంస్థ..
జి.వి.రంగారావు, ఎం.వెంకటేశ్వరరావు, ఆర్.వేణుగోపాలరావు

నగర పాలక సంస్థ..
డి.సింహాచలం, ఫిలిప్, ఎస్.అప్పారావు, ఎన్.శ్రీను, ఎస్.రామారావు

పురపాలక సంస్థ, రాజాం..
డి.టి.వి.కృష్ణారావు, జి.గోపిశ్రీను

పురపాలక సంస్థ బొబ్బిలి
పి.ప్రసాద రావు, ఎం.జగన్‌మోహనరావు, పి.సురేష్ బాబు

జిల్లా విద్య శిక్షణ సంస్థలో..
కె.రామకృష్ణారావు, బి.రామునాయుడు

క్రీడాప్రాధికార సంస్థ..
పైలా అప్పలనాయుడు

పంచాయతీ శాఖ..
ఎం.ఫణిభూషణ్, ఐ.సురేష్, పి.విమలకుమారి, జవీజె పాత్రో, ఎం.రమణ, కె.ఎర్రినాయుడు

సమాచార పౌర సంబంధాల శాఖ
ఎ.శ్రీలక్ష్మి, డి.నారాయణరావు

ప్రజా రవాణా శాఖ..
పి.ప్రవీణ్‌కుమార్, కె.సత్యనారాయణ, ఎం .దుర్యోధన, సీహెచ్ఎస్ కుమార్

జిల్లా ప్రజాపరిషత్
ఎ.వేదవతి, జి.కాశీ విశ్వనాథరావు, ఎ.త్రినాథరావు, సీహెచ్.శ్రీరాములునాయుడు, బి.సత్యవాణి

ప్రణాళికా శాఖ..
యు.సురేష్, సత్యనారాయణ, జి.హరినాక్షి

బ్యాంకింగ్ విభాగం..
విజయ్ సుబ్రహ్మణ్యం, పి.చిరంజీవి వెంకటేష్, హరీష్ బ్రహ్మనాయుడు, వై.దీప్తి ప్రత్యూష, కేవీవీ ఆర్ఎన్.సత్యనారాయణ, పీఎస్.మల్లేశ్వరరావు, వి.రవిశంకర్.

పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ విభాగం..
సీహెచ్ వెంకటస్వామినాయుడు, సీహెచ్ సాల్మన్ రాజు, ఎస్.పి.అహ్మద్, ఆర్.దుర్గావెంకటేష్, భాగది భాను, చుక్క శ్రీనివాసరావు

గ్రంథాలయ సంస్థ..
పట్నా శ్రీనివాసరావు, వై.మహేశ్వరరావు

గ్రామ, వార్డు సచివాలయ శాఖ..
చల్లవాని తోట, పాల్‌నగర్, అయ్యగారి రమాదేవి, కడుబండి చాందిని, మిడతాన రాంబాబు, యు.రమాదేవి, కె.రామారావు, వి.గణేష్, బొబ్బిలి సత్యవతి, నేతేటి రమేష్, మీసాల సాయికుమార్

వస్తువులు, సేవా పన్నుల సహాయ కమిషనర్ కార్యాలయం..
పి.వి.రమణమూర్తి, వి.వంశీకృష్ణ, ఎస్ఎన్‌వీఎస్ఎస్.చంద్రమౌళి, కె.తాతారావు, కె.ప్రకాష్, పి.చంద్రశేఖర్, ఎం.శ్రీను, జి.అలేఖ్య

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో..
ఎం.విజయలక్ష్మి, వి.ఎల్.క్రుణలత, బీఏ నరసింహరాజు, ఆర్.వసంతకుమార్, సీహెచ్.సంతోష్‌కుమార్

నేటి నుంచి రాష్ట్ర స్థాయి కబడ్డీ, ఖోఖో పోటీలు

- రాజీవ్ క్రీడామైదానంలో రెండు రోజుల పాటు నిర్వహణ
- పాల్గొననున్న 10 కబడ్డీ జట్లు, 8 ఖోఖో జట్లు



రాష్ట్ర స్థాయి ఆహ్వానపు కబడ్డీ, ఖోఖో పోటీలకు మైదానాలను సిద్ధం చేస్తున్న దృశ్యం

విజయనగరం: జిల్లా కేంద్రం విజయనగరం వేదికగా రెండు రోజుల పాటు జరగనున్న ఆహ్వానపు కబడ్డీ, ఖోఖో పోటీలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. కబడ్డీ, ఖోఖో పితామహుడు స్వర్గీయ వై భగవాన్ దాస్ వద్ద శిక్షణ పొందిన ఖోఖో క్రీడాకారుడు ఎస్ఆర్ఐ కేకే కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని రాజీవ్ క్రీడామైదానం వేదికగా ఈ రెండు క్రీడాంశాల్లో పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో ఖోఖో క్రీడాంశంలో విజయనగరం, విశాఖ, శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, ప్రకాశం, నెల్లూరు జట్లు పాల్గొననుండగా..కబడ్డీలో ఉత్తరాంధ్ర జిల్లాలైన విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల నుంచి 10 జట్లు ప్రాతినిధ్యం వహించనున్నాయి. ఈ రెండు క్రీడాంశాల్లో విజేతలుగా నిలిచిన మొదటి జట్టు రూ.30వేలు, ద్వితీయ స్థానం దక్కించుకున్న జట్టు రూ.20వేలు, తృతీయ, నాల్గవ స్థానాలు దక్కించుకున్న జట్లుకు రూ.15వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలు బహూకరిస్తామని నిర్వాహకులు ప్రకటించారు. పోటీలను లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో నిర్వహించనుండడంతో జిల్లా ఖోఖో, కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు ఇప్పటికే మైదానాలు సైతం ఖరారు చేసి సిద్ధం చేశారు. అంతేకాకుండా హాజరవుతున్న క్రీడాకారులకు అవసరమైన భోజన, వసతి సదుపాయాలను కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బొబ్బిలి: ఇటీవల మదర్సా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన మండలంలోని గున్నతోటవలసకు చెందిన అల్లు శ్రీనివాసరావు(48) విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతిచెందాడు. ఈ మేరకు ఎస్ఐ చదలవాడ సత్యనారాయణ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గున్నతోటవలసకు చెందిన అల్లు శ్రీనివాసరావు తన ఆటోలో గ్రామానికి చెందిన మరో ఇద్దరిని తీసుకుని ఈనెల 21న రైల్వేస్టేషన్‌కు వెళ్తుండగా, మదర్సా వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసరావు తీవ్రంగా గాయపడడంతో విశాఖ తరలించారు. మృతునికి భార్య దమయంతి, కుమార్తె, కుమారుడు భావన,మహేష్‌లు ఉన్నారు. మృతదేహానికి విశాఖలో పోస్టుమార్టం నిర్వహించి,కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్సై తెలిపారు.

అనుమానాస్పదరీతిలో కాలిన ఆటో



గొర్లెసీతారాంపురంలో కాలిన ఆటో

బొబ్బిలి రూరల్: మండలంలోని గొర్లెసీతారాంపురం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి దాటాక గ్రామానికి చెందిన జలుమూరు సురేష్ ఆటో కాలిపోయింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో సురేష్ ఇంటి ముందర ఆటో పెట్టగా, అర్ధరాత్రి సమయంలో తన పక్కనే ఆటోకాలిపోతుండడం గమనించి,స్థానికులను అప్రమత్తం చేయగా,అప్పటికే ఆటో కాలిపోయింది. ఈమేరకు బాధితుడు సురేష్ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశాడు. ఎవరో కాల్చేసినట్లు ఉందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు మేరకు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆంధ్రా జట్టు ఘనవిజయం

- అస్సాం జట్టుపై ఇన్నింగ్స్ 95 పరుగుల తేడాతో గెలుపు
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన రాయుడు





విజయం సాధించిన ఆంధ్రా జట్టు, (ఇన్‌సెట్లో) మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు సొంతం చేసుకున్న రాయుడు

విజయనగరం: జిల్లా వేదికగా జరిగిన రంజీ క్రికెట్ మ్యాచ్‌లో ఆంధ్రా క్రికెట్ జట్టు ఘన విజయం సాధించింది. డెంకాడ మండలం చింతలవలసలో గల డాక్టర్ పీవీజీ రాజు ఏసీఏ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆవరణలో మూడు రోజులుగా జరుగుతున్న మ్యాచ్‌లో అస్సాం జట్టుపై ఇన్నింగ్స్ 95 పరుగుల తేడాతో ఆంధ్రా జట్టు గెలుపొందింది. టెస్ట్ మ్యాచ్ తరహాలో నాలుగు రోజుల పాటు జరగాల్సిన మ్యాచ్‌ను అద్భుత ఆల్‌రౌండర్ ప్రతిభతో ఆంధ్రా జట్టు మూడు రోజులకే ముగించగా..రెండు ఇన్నింగ్‌ల్సలో ఏడు వికెట్లు పడగొట్టిన రాయుడు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. 23 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 62 పరుగుల ఓవర్‌నైట్ స్కోరు వద్ద గురువారం మూడవ రోజు రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన అస్సాం జట్టు 54.1 ఓవర్లలో 153 పరుగులకే ఆలౌటైంది. ఆంధ్రా బౌలర్‌లు లలిత్ మోహన్ 40 పరుగులిచ్చి 5 వికెట్లు దక్కించుకోగా..షోయాబ్ మహ్మద్‌ఖాన్ 30 పరుగులిచ్చి 2 వికెట్లు, ఎం రాయుడు 34 పరుగులిచ్చి 2 వికెట్లు చేజిక్కించుకుని అస్సాం బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్ బాట పట్టించారు. దీంతో ఆంధ్రా జట్టు మరో ఇన్నింగ్స్ మిగిలి ఉండగానే 95 పరుగుల తేడాతో విజయం సాధించింది. అంతకుముందు ఆంధ్రా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 112 ఓవర్లలో 361 పరుగులు చేయగా..అస్సాం జట్టు 37.5 ఓవర్లలో 113 పరుగులు చేశారు.